సంపూర్ణ ఆరోగ్యం పొందండి

... తరువాత ... గుప్త ... వారలకు ... చేయబడును. హెడ్డీ ... హెడ్డీ ... సంప్రదించండి డా॥ రాయ్ గుప్త లోగముల నివారణ నిపుణులు. గాంధీ నగరం విజయవాడ—3 ఫోన్ : 74658
సంప్రతించు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు
(ఆదివారముకూడా అనుప్రతి పనిచేయును)

ఉదయం ***
304407
విజయవాడ
శనివారం
4-3-74
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 325
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆరోగ్యకరము పుష్టికరము అయిన సరిమురుతు
సాధన శుక్రసంజీవిన్
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & అపోరము
సాధన ఔషధాలయం-రాజా

పంచాయితీరాజ్ అధినేతలు జిల్లా అధికారుల మధ్య సమన్వయం : ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3 : రాష్ట్రంలో పంచాయితీ రాజ్య వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడం కనుక పంచాయితీరాజ్య సంస్థల అధినేతలు జిల్లా అధికారుల మధ్య సమన్వయం, సహకార దృష్టి సుప్రభావం పెంపొందాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు కోరారు. జిల్లా కలెక్టర్లు జిల్లాపరిషత్ అధ్యక్షుల సంయుక్త సమావేశంలో నేడు ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఎవరు గొప్ప ఎవరు తక్కువ అనే భావం తగదన్నారు.

మంత్రులు, డెప్యూటీ బోర్డు సభ్యులు, ప్రభుత్వ కార్యదర్శులు, ఉన్నతాధికారులు, పంచాయితీరాజ్య పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎన్. యాతిరాజారావు ప్రభృతులు కూడా సమావేశానికి విచ్చేయగలరు. ఈ సమావేశం పంచాయితీరాజ్య రైజనందిన పథకంలో ఎదురవుతున్న అనేక క్లిష్టమైన సమస్యలు గురించి విపులంగా చర్చ జరుగుతోంది.

నిజమైన గ్రామీణాభివృద్ధి సాధన పంచాయితీరాజ్య పాలన ద్వారానే సాధ్యమనే దృఢమైన అభిప్రాయము తమకు గలదని, లోపాలు లేకపోలేదని అయితే అవి అందరం కలసి సరిదిద్దుకోవచ్చునని అతిశయమైన పెద్ద దోషాలు లేవని ముఖ్యమంత్రి అన్నారు. పంచాయితీరాజ్య వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి త్వరలో ప్రభుత్వము అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

పంచాయితీరాజ్య సంస్థల పనితీరు విషయంలో ప్రభుత్వము చూపుతున్న శ్రద్ధాసక్తులు చూపడం లేదో, ఉద్దేశ పూర్వకంగానే అటంకాలు కలిగిస్తున్నారనే భావన విరాధారమైనదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ భావంతో జిల్లాపరిషత్తు అధ్యక్షులు విరాళ విన్నపాలు చెందవలసిన పని లేదని అయిన తెలియజేశారు.

కావలసినంత డబ్బు ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు అందివ్వలేని కారణంగానే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతున్నదని గమనించాలని అయిన కోరారు. డబ్బు అందిన పేరుకు అది నీబ్బందులతోపైన తప్పు నిర్మాణాత్మకమయిన కార్యక్రమాలపై ఖర్చు కాని దుస్థితిని కూడా పరిషత్తు అధ్యక్షులు గమనించాలని అయిన కోరారు.

పరిషత్తులు; సమితుల అధ్యక్షులు ఎరుపులు దురుపయోగం తరచుగా ఉపాధ్యాయుల బదిలీల వంటి అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శను వారు కూడా గమనించి వ్యవహరించుకోవాలని వారు చేయవలసిన ఎన్నో పెద్ద పెద్ద పనులు ఉన్నవని, విమర్శలకు దారితీసే చిన్న చిన్న విషయాలలో వారు కాలం వృధాచేయరాదని శ్రీ వెంగళరావు హితవు చెప్పారు.

ఒక్కసారి మీరు ఆత్మావలోకనం చేసుకోండి. నేను చెప్పే విషయాలు అనడం లేదు. మీరు చిత్తశుద్ధితో ఒక లక్ష్యం పెట్టుకొని పనిచేయాలన్నదే నేను మరీ మరీ చేస్తే మనవి అని అయిన విజ్ఞప్తి చేశారు.

జర్చ ప్రారంభమయే ముందు ఆరేకమంది జిల్లాపరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ పంచాయితీరాజ్య వ్యవస్థలో ప్రభుత్వం కొంతకాలం క్రితం తెచ్చిన మార్పులు ఈ రంగంలో తమ స్థానాలు తగ్గించి దైనందిన పాలనలో ముళ్ళకంచెలు ఏర్పరుస్తూ ప్రజలు తమను అగౌరవపరచేందుకే తోడ్పడినవని, ఏ లక్ష్యంకోసమైతే పంచాయితీరాజ్యవ్యవస్థ ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని సాధించాలంటే తమ పూర్వపు అధికారాలు తిరిగి తమకు అప్పగించాలని వాదించారు. గ్రామీణప్రాంతాల్లో నిర్మాణాత్మకమైన ఏకార్యక్రమమైనా పంచాయితీ రాజ్య సంస్థల ఆధినేతలవలన వారిపలుకుబడి ప్రతిష్ఠ ప్రజలలో వారికున్న గౌరవ మర్యాదల వలనే జరిగింది గాని అవి అధికారుల విజయాలు మాత్రం కావని మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి అసహనతమను విరక్తితోటే దిష్టిబొమ్మవలె మార్చివేయడానికి ప్రభుత్వ విధానం తోడ్పడిందని నెల్లూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వేనకూరుగోపాలకృష్ణారెడ్డి విమర్శించారు.

ప్రజలలో తమను అప్రతిష్ఠ తేవడం కోసమే ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వం పంచాయితీరాజ్య విధానంలో మార్పులు చేరుతో తమను పెద్ద గుమాస్తాల స్థాయికి దించివేసినట్లు కనిపిస్తున్నదని చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గణపా రామస్వామిరెడ్డి వ్యాఖ్యానించారు.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. బి. కె. సత్యనారాయణరావు, విశాఖపట్నం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పాగి సీతారామరాజు మాట్లాడుతూ ఎక్కడో ఒకటో అరో లోపాలు జరిగితే అందరివి కిట్టకట్టి తూలనాడడం సమంజసం కాదని అన్నారు. పంచాయితీరాజ్యంలో జరుగుతున్న లోపాలకు అధికారులు కూడా బాధ్యులేనని, అయితే వారిపై తమకు ఎట్టి ద్వేషం లేదని ప్రభుత్వం ప్రస్తుత విధానం త్వరగా తగు విధంగా మార్చితే తప్ప పంచాయితీరాజ్య పాలన మెరుగుకాజాలదని యూ యూరుపుర అధ్యక్షులు అన్నారు.



గుజరాత్ బంద్ సందర్భంగా అల్లర్లు: బరోడాలో కాల్పులు

అహ్మదాబాదు, మార్చి 3: విద్యార్థులపై పోలీసుల అత్యాచారాలకు నిరసనగా నవ నిర్మాణ యువక సమితి "గుజరాత్ బంద్"కు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని అహ్మదాబాదులోనూ, రాష్ట్రంలోని పెక్కు ఇతర చోట్ల నేడు దుకాణాలను, ఇతర సంస్థలను మూసివేశారు.

అహ్మదాబాదులోనూ, రాజకోటలోనూ పిన్న కూడా బంద్ జరిగింది.

అహ్మదాబాదులో ఈ ఉదయం కొన్ని బస్సులపై జనం రాళ్లు రువ్విన దరిమిలా కొన్ని మార్గాలలో బస్సులను రద్దు చేశారు. ఇతర పట్టణాలలోకూడా బస్సుసర్వీసులు దెబ్బతిన్నాయి. అయితే చాలా పట్టణాలలో ఆటోరిక్షాలు తిరుగుతూనే ఉన్నాయి.

ఆందోళనను తాత్కాలికంగా భారత రాజధానికి మార్చేందుకు గుజరాత్ విద్యార్థులకు, యువజనులకు నవనిర్మాణ్ సమితి చలో ఢిల్లీ పిలుపు ఇచ్చింది.

సూరత్ పటణంలోనే అయిదు ప్రాంతాలలో నేటి రాత్రి 8 గంటలనుంచి జాగ్రత్తగా మర్ఫీ కర్ఫ్యూ విధించారు.

నేడు ఆదివారం దుకాణాలకు మామూలుగా సెలవు అయినందున, నగరాలలో బంద్ ప్రభావం అంతగా కనిపించలేదు. అయితే ఆదివారం మామూలుగా తెరువబడే కొన్ని దుకాణాలు మూసి వెయబడ్డాయి. సిటీబస్సులు మామూలుగా నడిచాయి.

బరోడాలో వాడి ప్రాంతంలో పోలీసులు గుంపు పై మూడు రవుండ్లు కాల్పులు జరిపారు. అక్కడ గుంపు రెండు దుకాణాలు లూటీ చేసి, మరొక దుకాణానికి నిప్పు పెట్టారని పోలీసులు పై రాళ్లు రువ్వారని, వారిని చెదరగొట్టడానికి బష్పవాయువు ప్రయోగించి విఫులైన పోలీసులు కాల్పులు జరిపారని ఇక్కడకు అధికారికంగా అందిన వార్తలు తెలుపుతున్నవి.

కాంబేలో ఒక గుంపు పురపాలక సంఘాధ్యక్షుడు కారు పై రాళ్లు రువ్వగా అయిన గాయపడ్డారని తెలిసింది. రెండు అశ్రుగ్యాస్ కాల్పిన్లకు గుంపు చెల్లాచెదురైనారు.

అహ్మదాబాద్ లోరెండు చోట్ల పోలీసులపై రాళ్లు రువ్విన గుంపును చెదర గొట్టడానికి బష్పవాయువు ప్రయోగించారు.

——o:o——

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉపఎన్నిక: కాంగ్రెసు విజయం

కలకత్తా, మార్చి 3 : పశ్చిమ బెంగాల్ శాసనసభకు గాయఘటా నియోజకవర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీమతి మీరారాణి మెట్రా ఎన్నికయ్యారు. తన సమీప ప్రత్యర్థి శ్రీ రాధాపదబిశ్వాస్ (ఇండి) ను ఆమె 16483 ఓట్లతేడాతో ఓడించారు. ఈ స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు.

శ్రీమతి మీరారాణి భర్త శ్రీ చండీపద మిత్రా హత్యవల్ల గత డిసెంబరు మాసంలో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడింది.

——o:o——

విడాకుల సమస్యపై ఇటలీలో రిఫరెండం

రోమ్, మార్చి 3 : ఇటలీలో సంకీర్ణ మంత్రివర్గం నిన్న రాజీనామా చేసిందంత గత వారంలో ఐరోపాలో దేశాలలో అధికభాగం నుంచి వైదొలగిన మంత్రివర్గాల సంఖ్య మూడుకు పెరిగింది. రాజీనామా చేసిందానికి ముందు ఇటలీ మంత్రివర్గం సమావేశమై విడాకుల చట్టాన్ని రద్దు చేయాలా లేదా అన్న సమస్యపై యూ నెల 12న దేశంలో జనాభ్యాసేకరణ (రిఫరెండం) జరగాలని నిర్ణయించింది.

ఇటలీలో రాజకీయం వలదని 1948లో ఇటాలియనులు వోటు ద్వారా నిర్ణయించిన తర్వాత దేశంలో జనాభ్యాసేకరణ జరగడం యిదే ప్రథమం. ఇటలీలో పాతికేళ్ల పైగా తర్వాత రాజీనామా చేసిన మంత్రివర్గాలలో యిది 35వది. బరోపాలో ఈ నెలలో ఫ్రాన్స్, బ్రిటిష్ మంత్రివర్గాలు రాజీనామా చేశాయి.

కలెక్టర్లకు ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 3 : భూమి ... నిధుల ఆప్పులు వసూలుకు ... సమస్యలు జిల్లా కలెక్టర్లు ... అధికారులు రెండు రోజుల సదస్సు పర్యవేక్షణం జరిగింది

గ్రామాల రికార్డులను సవరించడం, రెవిన్యూ శాఖలో అనుసరించే పద్ధతులను, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు విజ్ఞప్తులు పరిష్కారంలో ఆలస్యాలు నివారణకు అనుసరించే మార్పు చేయడం పరిపాలన సమస్యలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి ఈ విషయాలలో వివరాలతో తగిన ప్రతిపాదనలు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరడం జరిగింది.

రైతులకు రెవిన్యూ పాస్ పుస్తకాలు యివ్వడం గురించి కూడా చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రభుత్వము ఇంతవరకు జారీ చేసిన ఆదేశాల ప్రతి పత్రికన్నై రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు ఇవ్వడానికి తగిన చర్యలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

హరిజనుల ప్లాటుల నిర్మాణం పూర్తి చేయుటకు, అభివృద్ధి పనులు వసూలుకు సంబంధించిన సమస్యలలో, చట్టాన్ని తగు రీతిని సవరించి, దీనికి సంబంధించిన ఆలస్యాలు నివారించవలసిన మార్గం ఉంది. పంట కాలువలకు నీటి సమస్యలు పరిష్కారం చేసి, లిఫ్టు ఇరిగేషన్‌లకు అవకాశం లేకుండా చేయడాన్ని గురించి కూడా వివరంగా చర్చలు జరిగాయి.

సవరించబడిన క్రిమినల్ ప్రసీజర్ కోర్టు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రావస్తుంది. దీనిలోని ప్రధానాంశాలను కలెక్టర్లకు రెవిన్యూ అధికారులకు ప్రధాన కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి వివరించారు. దీని ప్రకారం తీసుకొనవలసిన చర్యలను గురించి సలహాలు చెప్పారు.

అధికార భాషగా తెలుగు అమలు గురించి తాలూకా స్థాయిలో వచ్చే ఉగాది నుంచి, జరగవలసిన ఏర్పాట్ల గురించి విద్యామంత్రి జిల్లా కలెక్టర్లకు తగిన సూచనలు చేశారు.

పేదలకు భూముల పంపిణీ కూడా చర్చకు వచ్చింది. ఈ కార్యక్రమం త్వరగా పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది. భూములు కేటాయింపబడినవారు, ముఖ్యంగా హరిజనులు, బలహీనవర్గాలవారు భూములు సాగుచేయటం చూడాలని, అవి సాగులోకి తీసుకురావడంలో సహాయపడాలని కూడా ఆదేశించారు.

బచవత్ అవార్డు : ఆంధ్రకు తీరని నష్టం

శ్రీ పి. వి. చౌదరి వివరణ

విజయవాడ, మార్చి 3 : బచవత్ ట్రిబ్యునల్ రిపోర్టువల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగిందని 1951 కృష్ణానదిలో కేటాయింపు ఒప్పందాన్ని పూర్తిగా తిరుగదోడే అధికారం బచవత్ సంస్థానికిలేదని న్యాయవాది శ్రీ పి. వి. చౌదరి ఇక్కడ పత్రికా విలేకరులగోష్ఠిలో పేర్కొన్నారు.

ఇప్పటికే వినియోగంలో ఉన్న జలాల మినహాయింపు మిగులు మొత్తాన్ని కేటాయించవలసి ఉండగా బచవత్ సంఘం పెన్నూరు మహారాష్ట్రులకు 1260 శతకోటి ఘనపుటడుగులనీరు కేటాయిస్తూ మిగిలిన దానిలో 800 శతకోటి ఘనపుటడుగులకు మించకుండా ఆంధ్రప్రదేశ్ వినియోగించుకోవాలని బచవత్ సంఘంచెప్పిన ఈ తీర్పు సమంజసంగాలేదని శ్రీ చౌదరి ఆందోళన వ్యక్తపరచారు. అంధ్రకు విద్దిష్టమైన కేటాయింపు లేదన్నారు.

1951 ఒప్పందాన్ని పెన్నూరు రాటిపై చేయుటంటమాత్రాన దానిని తిరుగదోడే హక్కు లేదన్నారు.

1972 లో కృష్ణానదిలో 1400 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉందని లెక్కతేలితే ఆంధ్రప్రాంతం వినియోగించుకోవలసింది 140 శతకోటి ఘనపుటడుగులు మాత్రమేనన్నారు. ఇలాంటి ఒప్పందంవల్ల కృష్ణాడెల్టా బంజరుగా మారిపోయే ప్రమాదం గలదన్నారు.

ఆంధ్రులు ఇప్పటికే 750 శతకోటి ఘనపుటడుగులనీరు వినియోగించుకుంటున్నారని ఇకమనకు ఎక్కువగా అభిస్తున్నది అని చెప్పుకో వలసింది 50 శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమేనని అన్నారు. ఈ అవార్డువల్ల పులివింతల ఆనకట్టకట్టుకునే అవకాశంలేకుండా రాయలసీమకు కృష్ణానదినీరు అభ్యంతరమని శ్రీ చౌదరి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈతీర్పునకు వ్యతిరేకంగా అపీలు చేయాలి అందు ఒకవేళ ... పోయినా ఇంతకంటే వచ్చేనష్టం ... నీరు లేదన్నారు.

హైదరాబాద్ క్రికెట్ : నరసింహారావు సెంచరీ

హైదరాబాదు, మార్చి 3 : మహారాష్ట్ర, హైదరాబాద్ క్రికెట్ జట్టుల మధ్య లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రాఫీ పోటీ రెండవ రోజున నేడు హైదరాబాద్ జట్టు నాయకులు జయసింహ, కొత్త అబుగాడు నరసింహారావు చెరొక సెంచరీ కొట్టారు.

మహారాష్ట్ర జట్టు మొదటి బ్యాటింగ్స్‌లో 254 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టు 493 పరుగులు చేసింది. నేడు ఆట ముగిసే సమయానికి మహారాష్ట్ర జట్టు రెండవ బ్యాటింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది.

——o:o——

తిరువేంద్రం, మార్చి 3 : కేరళశాసనసభ రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు ఈనెల 21 న జరుగుతాయి. ముగ్గురు సభ్యులను ఎన్నుకో వలసివుంది.

కాలేజీ చౌకీదారు, అతని భార్య హత్య

అల్లాబాద్, మార్చి 3 : ఇక్కడ ఒక కళాశాలకు చెందిన ఒక చౌకీదారును, అతని భార్యను నిన్న తెల్లవారు రూమున కొంతమంది దుండగులు దారుణంగా హత్య చేశారు.

కళాశాల నిధుల "దుర్వినియోగానికి" సరిబంధించిన కొని పత్రాలను అపహరించడానికి దుండగులు పై కిటికీల గుండా ఆఫీసు గదిలో ప్రవేశించారనీ, చౌకీదారు తమను ప్రతిఘటించడానికి ప్రయత్నించగా దుండగులు అతనిని కొట్టి చంపి ఉంటారని నగర పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్ హెచ్ తెలిపారు. కళాశాల హాలులో పడుకున్న చౌకీదారు భార్య అతని కేకలు విని, లోపలికి దుండగులు ఆఫీసు గదిలోకి వెళ్లగా దుండగులు ఆమెను కూడా హత్య చేశారనీ అయిన వివరించారు.

ఈ సందర్భంలో ఇంతవరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

అసలుకు 15 రెట్లు వడ్డీతో తీరని బాకీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3 : పెట్టుబడి దారులనుండి రెండు వేల రూపాయలు అప్పు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉద్యోగి ఒకరు ఇంతవరకు రు. 30 వేల వడ్డీ కింద చెల్లించారు. అయితే ఇంకా బాకీ తీర్మానం కలేదు.

ఇది అతిశయోక్తిగా గోచరించినా వాస్తవం. జీతాలు పుచ్చుకొనే రోజున పెట్టుబడిదారులు కార్యాలయాల వద్ద ప్రభుత్వోద్యోగుల పట్టు దురుసుగా ప్రవర్తిస్తున్నారని రోసన చేస్తున్నారు.

ఫిర్యాదులు రాగా పోలీసుల దర్యాప్తులో పై అంశం తెలియవచ్చింది.

తీసుకొనే బాకీలపై వడ్డీ పేరిట పెద్ద మొత్తాల వసూలు చేయడానికి కొంతమంది పెట్టుబడిదారులు ఉద్యోగుల యిబ్బందిపెడుతూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటారు.

పోలీసువారు ఇలాంటి వడ్డీ వ్యాపారుల 17 మందిని పట్టుకున్నారు. వడ్డీ వ్యాపార (తెలంగాణ) చట్టం క్రింద వారిపై నేరారోపణ చేస్తున్నారు.

వ్యవసాయోత్పత్తి పథకాలకు తగు ఆర్థికసహాయం: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 3 : వ్యవసాయోత్పత్తి పథకాలకు ఆటంకం రాకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆర్థికసహాయం తప్పక చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు హామీఇచ్చారు.

వ్యవసాయ, పశు సంవర్ధక, పాలఉత్పత్తి శాఖల సంయుక్త లక్ష్యంలో నిర్మాణమైన సదస్సుకు వేటిపాయింట్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో రైతులకు సంవత్సరానికి మూడు మాసాలు మాత్రమే పని ఉంటోందని, పశుసంవర్ధకశాఖను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సంవత్సరమంతా పని కల్పించవలసిన అవసరం ఉన్నదని వక్కాణించారు.

కరువు కాటకాలు వచ్చినపుడు ఈ రైతులంతా పశుసంవర్ధక, పాలఉత్పత్తులపై జీవించడానికైనను ఈ రెండు శాఖలలోను ఎక్కువ అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

ఈ సదస్సుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయరాష్ట్రమైనందువల్ల గ్రామీణ ప్రజల భవిష్యత్తు, అభ్యున్నతి వ్యవసాయ రంగం పనితీరు తీరు తెన్నులపై ఆధారపడి ఉన్నదని గుర్తించాలని సదస్సుకు హాజరైన శాస్త్రవిజ్ఞానవేత్తలకు గుర్తు చేశారు. నాగార్జునసాగర్, పోచంపాడు మొదలైన పెద్ద ప్రాజెక్టులవల్ల అయికట్టు అభివృద్ధి కాగలదని చెబుతూ ముఖ్యమంత్రి, నీటివనరులను సద్వినియోగం చేసుకోవాలనే దృఢసంకల్పం రైతులలో జాగృతమైందని, అయితే రైతులకు మంచి విత్తనాలు సరఫరాచేసే, పంటలు తగుళ్ల నివారణ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టవలసిన ఆవశ్యకత వ్యవసాయ రంగంపై ఉన్నదన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి తమ లక్ష్యోపన్యాసంలో అన్ని రంగాలలోను ఉత్పత్తిదారులు తమ తయారు చేసిన వస్తువులకు ఎవరికి వారు ధరలను నిర్ణయించే హక్కు కలిగి ఉండగా ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రం ఉత్పత్తి ధరను నిర్ణయించే హక్కు వ్యవసాయదారునికి లేక పోవడం దురదృష్టకరమన్నారు. ఎరువుల పంపకం విషయంలో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం దానిని మెరుగు పరచడానికి మార్గాలు అన్వేషిస్తుందని, త్వరలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించగలదని ఆర్థిక మంత్రి చెప్పారు.

అంతకు ముందు ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ, జాతీయపరంగా అభివృద్ధిబోర్డు సలహాపై రాయలసీమలోని కె. సి. కాల్వ ప్రాంతంలో ఒక పాలపాడి కర్మాగారాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. అయితే ప్రణాళికలో గిరిజన ప్రాంతాలలో తోటల పెంపకానికి అనేక పథకాలు చేపట్టబడుతున్నాయని అయిన చెప్పారు. అయితే ప్రణాళికలో పాల పథకాల నిమిత్తం 800 లక్షల రూపాయల కేటాయింపడం జరిగిందన్నారు. పాలకొండ, కుప్పంలలో రెండు పాలఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పనున్నట్లు కూడా అయిన చెప్పారు.

పశు సంవర్ధకశాఖ కమిషనర్ శ్రీ పి. కృష్ణారావు కూడా ప్రసంగించారు. రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఇక్బాల్‌చంద్ అధినందనలు తెలిపారు.

టర్కిష్ విమానం పతనం

పారిస్, మార్చి 3: 180 మంది ప్రయాణికులు గల టర్కిష్ విమాన సంస్థకు చెందిన డిసి—10 జట్ విమానం నేడు పారిస్‌కు ఉత్తరంగా కూలిపోయిందని విమానాశ్రయం అధికారులు చెప్పారు.

ఈ జట్ విమానం యు. టి. 1 ప్రెంచి విమాన సంస్థకు చెందినదని ప్రెంచి రేడియో మొదట పేర్కొన్నది. కాని అది టర్కిష్‌విమానమని విమానాశ్రయం అధికారులు చెప్పారు.

భారత్, ఆస్ట్రేలియాలమధ్య సహకారం పెంపుదల సూచన

న్యూఢిల్లీ, మార్చి 3 : భారత, ఆస్ట్రేలియా దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు పెంపొందించడానికి కృషి జరగాలని రెండు దేశాల మధ్య అధికారుల స్థాయిలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

ఫిబ్రవరి 27 నుండి మార్చి 1 వరకు కన్‌బెర్రాలో భారత, ఆస్ట్రేలియాల మధ్య అధికారుల సమావేశం జరిగింది. భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, ఆస్ట్రేలియా ప్రతినిధి వర్గానికి ఆ దేశపు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రెనాప్ నాయకత్వం వహించారు. అధికారుల స్థాయి సమావేశంపై దేశ సంయుక్త ప్రకటన జారీ అయింది.

హిందూ మహాసముద్రాన్ని స్వేచ్ఛ మండలంగా చేసే ప్రతిపాదనపై కూడా ఈ సమావేశంలో చర్చజరిగింది. బంగ్లాదేశ్‌ను పాకిస్థాన్ గుర్తించడాన్ని సమావేశం హర్షించింది. అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థను పటిష్టం చేయవలసిన ఆవశ్యకతను ఈ సమావేశం గుర్తించింది.

ఆస్ట్రేలియా ప్రభుత్వం యుటిలిటీ గ్రేడ్‌కన్న చర్యల వలన ఆ దేశానికి భారతీయుడి ఎగుమతులు పెరగగల అవకాశం ఎక్కువైనట్లు యూరత ప్రతినిధివర్గం గుర్తించింది. గోధ్రెజ్, పశువుల పెంపకంలో పిత్తనాలు మొదలైన వాటిలో భారతీయ ఆస్ట్రేలియా నుండి యుటిలిటీ రకాలను అందగల అవకాశం గురించి చర్చ జరిగింది.

చర్చ పత్రికలు తమంలో భారతీయ ఆస్ట్రేలియా దేశాలు గల సహకారం గురించి పరిశీలించాలనే తీర్మానం ఆస్ట్రేలియా నుండి ... బ్బడం భారతీకు వస్తుంది.

ఉభయ దేశాల మధ్య త్వరలో ఢిల్లీలో ఏడవ దఫా చర్చలు జరుగుతాయి.

——o:o——

పంజాబ్‌లో పెట్రోల్ పంపులు

మోగా, మార్చి 3 : పంజాబులో పెట్రోలు పంపులు అదివారాలు పనిచేయవు. వారంలో మిగిలినరోజులలో రోజూ 16 గంటలు మాత్రమే పనిచేస్తాయి. అంటే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటలకు వుంటాయని రాష్ట్ర పెట్రోల్ డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రకటించారు.

బల్గేరియా ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 3 : బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంక్ టాడొరొవ్ సోమవారం ఇక్కడకు వస్తారు. వారంరోజులు భారత్‌లో పర్యటిస్తారు.

మద్రాసుకు అయ్యప్ప విగ్రహం

కొట్టాయం, మార్చి 3 : మద్రాసులోని నుంగంబాకంలోని ఆలయంలో ప్రతిష్ఠించదానికిగాను శబరిమలైనుంచి పంచలోహాలతో రూపొందించిన అయ్యప్ప విగ్రహాన్ని మోటారు కార్లో పూలతోపుతో తీసుకువెళ్లారు. వివిధ పుణ్యక్షేత్రాల మీదగా పయనించి ఇది 9 వ తేదీకి మద్రాసు చేరుతుంది.

రైతులపై పోలీస్ కాల్పులు

దండీఘర్, మార్చి 3: కర్నూలులో జిల్లాలో మానె కిసరం పెట్రోలు బంకు దగ్గర దేశం 150 మంది రైతులు నిన్న సాయంత్రం దుర్వ్యవహారానికి దిగడంతో పోలీసులు లాఠీలతో కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు. ఏడుగురు గాయపడ్డారు.

రైతులు వివరిస్తూగా రాళ్ళు విసరటంచేత 20 మంది పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది.

రైతులు పెట్రోలు బంకు సమీపంలో గల బస్సుస్టాండులను చుట్టు ముట్టారని, బస్సులకు కదలనీయలేదని తెలుస్తున్నది.

దండీఘర్‌లో అదనపు అధ్యక్షుడు శ్రీ దాహాబ్‌సింగ్ టుర్ ఒక ప్రకటన చేస్తూ పోలీసులు కాల్పులగురించి నిజానిజాలు తెలుసుకొనటానికి శ్రీ బల్వంత్‌సింగ్, శ్రీ జి. ఎస్. ధిల్లన్‌లతో ఒక సంఘాన్ని నియమించినట్లు తెలిపారు.

గుంటూరులో మిర్చి వ్యాపారం నిలుపుదల

గుంటూరు, మార్చి 3 : గుంటూరు మార్కెట్‌లో కొనుగోలు అయిన మిర్చి, అపరాలు, ధనియాలు వగయిరా సరకులు నిలుపుదల చేయడానికి వ్యాపారం సదుపాయంలేక నిలవ ఉండిపోయినందున. గుంటూరులో వ్యాపారం ఆరవతేదీనుండి ఈనెల 11 వ తేదీవరకు ఆపివేయాలని నిర్ణయించినట్లు గుంటూరు మిర్చి వ్యాపారుల సంఘం అధ్యక్షులు శ్రీ గోగంటి వీరనారాయణ తెలియజేస్తున్నారు. అందువల్ల రేపటినుండి 11 వ తేదీవరకు మిర్చి, అపరాలు, ధనియాలు వగైరా సరకులను గుంటూరు మార్కెట్‌కు తీసుకు రావద్దని రైతులకు మనవి చేస్తున్నారు.

——o:o——

రాష్ట్రంలో ధాన్య సేకరణ

హైదరాబాదు, మార్చి 3 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి నెల మధ్యకు 4.75 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ఇంతవరకు బంధ అధిక ధాన్యసేకరణ ఇది. ఏడవ జరగనేదని జిల్లా కలెక్టర్ల సభలో తెలియచేసింది.

యు. పి. లో కాంగ్రెస్‌కు 215 స్థానాలు లభ్యం

లక్నో, మార్చి 3: ఉత్తరప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో మొత్తం 425 స్థానాల్లో కాంగ్రెస్‌కు 215 స్థానాలు లభించాయి. 424 స్థానాల ఫలితాలు ప్రకటన జరిగింది. ఒక స్థానం ఎన్నిక రద్దు అయింది. వివిధ పార్టీల బలాబలాలు: కాంగ్రెస్ 215, బి. కె. డి. 106, జనసంఘ 61, సంస్థాకాంగ్రెస్ 10, సోషలిస్టు 5, సి. పి

ఎన్. జి. ఒ. లచే ఒరిస్సా గవర్నర్ జట్టీ "ఘెరావో"

భువనేశ్వర్, మార్చి 3 : ఫిబ్రవరి నెల జీతంలో విధించిన కోతను పునరుద్ధరించవలసిందని కోరుతూ నిన్న యిక్కడ వేలాదిమంది నాన్ గెజెటెడ్ ఉద్యోగులు రాష్ట్ర గవర్నరు శ్రీ బి. డి. జట్టిని సచివాలయంలోని ఆయన గదిలో ఒక గంటకు పైగా ఘెరావో చేశారు.

మధ్యాహ్నం భోజన విరామ సమయం నుంచి వారు గవర్నర్ గది వెలుపల గల వరండాలలో అడ్డంగా నిల్చుండిపోయారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అభ్యర్థనపై భారీయెత్తున పోలీసు దళం అక్కడకు వచ్చింది.

శ్రీ జట్టి సీనియర్ అధికారులను సంప్రదించి, ఉద్యోగుల జీతంలో కోతను పునరుద్ధరిస్తూ ఉత్తర్వు జారీ చేసిన విగాదట ప్రదర్శకులు "ఘెరావో"ను తొలగించారు.

గుజరాత్ అసెంబ్లీకి మాజీ మంత్రి రాజీనామా ఆమోదం

అహ్మదాబాదు, మార్చి 3 : మాజీ సహాయమంత్రి శ్రీ మగన్‌భాయ్‌బరోట్ నుంచి ఐదుగురు కాంగ్రెసు శాసనసభ్యులు శాసనసభా సభ్యత్వాలకు ఇచ్చిన రాజీనామాలను సభాపతి శ్రీ ఎల్. టి. త్యాగి నిన్న ఆమోదించారు.

దీనితో సభాపతి ఆమోదించిన రాజీనామాల సంఖ్య 49 కి పెరిగింది. రాజీనామా చేసిన కాంగ్రెసుసభ్యుల సంఖ్య 28కి పెరిగింది.

శ్రీ బరోట్ లష్కాదాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంనుంచి ఎన్నికయ్యారు.

గంజాయి రవాణా కారు పట్టివేత

హైదరాబాదు, మార్చి 3: నిన్న ఉదయం ప్రత్యేక నిఘా దళం గస్తీ తిరుగుతూ వుండగా నగరం వెలుపల నాగార్జునసాగర్ రోడ్డుపై అక్రమంగా మద్యాన్ని తీసుకు వెడుతున్న ఒక కారును కనుగొన్నారు.

ప్రత్యేక నిఘా దళాన్ని చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నం చేశారు. నిఘా దళం యస్‌స్పెక్టర్ శ్రీ ఎన్. చంద్రప్రకాశరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వెంకటరెడ్డి తమ నాయకం పై ఆ కారును వెంబడించి జానియర్ సర్టిఫైడ్ పాటశాలవద్ద పట్టుకున్నారు.

ఆ కారులో నల్గొండ జిల్లాకు గంజాయిని దొంగతనంగా తీసుకు వెడుతున్నట్లు బయటపడింది. కారును సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు పై అసిస్టెంట్ కమీషనర్ శ్రీ బాబూజీ పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీఅహ్మద్‌అలీ దర్యాప్తుచేస్తున్నారు.

రాష్ట్రంలో ఈ ఖరీఫ్ తరుణంలో 41 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి

హైదరాబాదు, మార్చి 3 : ఆంధ్రప్రదేశ్‌లో యీ సంవత్సరం ఖరీఫ్ పంట ఉత్పత్తి బాగా ఉండవచ్చునని, యింతకు ముందు సంవత్సరాల బియ్యపు ఉత్పత్తిని అధిగమిస్తుందని భావించబడుతున్నది. సమర్థమైన ఆజమాయిషీ పద్ధతులతో పాటు అధిక దిగుబడి వంగడాలను ఉపయోగించటం పంట బాగా దిగుబడి కావటానికి దోహదం కలిగించినట్లు చెప్పబడుతున్నది. ఈ బక్కి తరుణంలోనే సుమారు 41 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రం ఉత్పత్తి చేయవచ్చునని ఖరీఫ్ ఉత్పత్తి అంచనాలు వెల్లడిస్తున్నాయి.

వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి రాష్ట్ర వ్యవసాయశాఖ అనేక ప్రయోజకరమైన చర్యలను ప్రారంభించింది. అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం గూడా యిందులో వుంది. అన్నిజిల్లాలలోను విస్తృతంగా చేసే వరి, జొన్న పంటలకు విస్తరణ కార్యక్రమంలో ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడింది. కొన్ని జిల్లాలలో సజ్జ మొక్కజొన్న ఉత్పత్తి చేపట్టబడింది.

ఆహారపు ధాన్యాలు చేసే విస్తీర్ణంలో వరి 31.6 శాతం ఆక్రమిస్తున్నది. ఇది 32, 34, 182 హెక్టార్లలో పండించబడుతున్నది. అధిక దిగుబడికి రూపొందించబడిన వరుగుజ్జు రకాలు రాష్ట్రంలో సాగుబడికి సిఫార్సు చేయబడ్డాయి. ప్రజారణ పొంది యున్నారు విస్తృతంగా పండించబడుతున్నవరకలలో జరా, సోనా, రత్న, కావేరి మొదలైనవి వున్నాయి.

వివిధ ప్రాంతాలకు ఉపయోగకరంగా వుండగలవని భావించబడిన అనేక రకాల వంగడాలు, రైతులకు జారీ చేసే ముందు గత రెండు మూడేండ్లలో వేలాది ప్లిట్లలో చేయబడ్డాయి.

ఈ ప్రయోగాలు సఫలమై వివిధ పరిస్థితుల క్రింద వరి పండించడానికి అనువైన పైరకాల వంగడాలు శీఘ్రంగా వ్యాప్తి చెందటానికి దోహదం కలిగింది.

———:o:———

కేంద్రబడ్జెట్‌పై రాష్ట్ర సి. పి. ఐ. తీవ్ర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3 : రైల్వే బడ్జెట్, కేంద్రబడ్జెట్ సామాన్య ప్రజలను చెన్నపోటు పొడుస్తున్నాయని మితివాద కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ మండలి నేడు పేర్కొన్నది.

ఎన్నికల వాగ్దానాలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయని, సామాన్య ప్రజలు ఉపయోగించే ప్రతివస్తువుపైన పరోక్ష పన్నుల విధింపు జరిగిందని పార్టీ విమర్శించింది. ఉన్నత వాణిజ్య వర్గాలు, పారిశ్రామికులు మాత్రమే ఈ బడ్జెట్‌ను చూసి సంతోషిస్తున్నారని, సామాన్యప్రజలు, కార్మిక, ప్రజాస్వామిక పక్షాలు ఏకమై ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలి పోరాడాలని పార్టీ పేర్కొన్నది.

———:o:———

అక్రమరవాణా ఔతున్న లారీ బియ్యం స్వాధీనం

ఆకివీడు, మార్చి 3 : పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపాన గల కలిపూడి గ్రామం వద్ద రాత్రి 4 గంటలకు గణపవరం నుండి అక్రమంగా రవాణా అవుతున్న బియ్యపు లారిని భీమవరం సివిల్ సప్లయి అధికారులు ఎ. జి. వి. ఒ. శ్రీ కె. జాకబ్ పట్టుకుని స్వాధీనపరచుకున్నారు. దీని విలువ సుమారు 20 వేల రూపాయలు ఉంటుందని అంచనా.

ఈ దాడిలో జి. వి. ఎ. శ్రీ కె. అప్పల స్వామి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వి. రెడ్డి, శ్రీ కె. రాజయ్య, సివిల్ సప్లయి ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఇజాయిల్ రాజ మొదలగువారు ఉన్నారు.

రెవిన్యూ శాఖ సలహా సంఘం

హైదరాబాద్, మార్చి 3 : రెవిన్యూ శాఖకు శాసన సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శాఖకు సంబంధించిన విధానాలపై సలహాలిస్తారు.

రెవిన్యూమంత్రి అధ్యక్షులుగాను రెవిన్యూ శాఖ కార్యదర్శి కార్యదర్శిగాను ఉంటారు.

సభ్యులు శ్రీయుతులు ఎ. భగవంతరావు, పి.వెంకట్రావు, ఎ. శ్రీరాములు, ఎస్. లోకనాథ నాయుడు, కె. సాంబేశ్వరరావు, పి. కృష్ణప్ప, ఎన్. శ్రీనివాసులరెడ్డి, ఎం. నానాదాసు, ఆర్. తిరుపతిరావు (ఎం. ఎల్. ఎ. లు) పి. వి. కృష్ణారావు, టి. జయ్యర్ (మాజీ జాయింట్ యాజనారాయణ గారెటి వెంకటేశ్వర్లు, జి. భావన్నయ్య జి. సోమశేఖర్, కె. ప్రభాకర రెడ్డి, కొప్పుల వెంకటేశ్వర్లు (ఎం. ఎల్. సి. లు) ఎ. భాస్కరరావు, ఎం. ఎల్లన్న, ఎం. ఎం. రత్నం, కనకరి కమలమ్మ జె. దామోదరరావు, సాగుబల్లారెడ్డి, పి. హనుమంతరెడ్డి, టి. లింగయ్య, పి. నరసింహారెడ్డి, టి. హాలు గ్రీవారి, ఎం. ఒంకార్, పి. వి. రమణ (శాసన సభ్యులు).

ఒళ్ళుకాలి స్త్రీ మరణం

హైదరాబాద్, మార్చి 3: కర్నూలు జిల్లా పర్వతపల్లిలో గుడిసెకు నిప్పు అంటుకొని ఒళ్ళుకాలి ఒక స్త్రీ మరణించింది.

కాశాబు అనేవిడి పాలు కాస్తుండగా గుడిసెకు నిప్పు అంటుకోవడంచూచి సామాను బయటకు చేర్చడానికి ప్రయత్నించింది. ఈ సందర్భంలో ఆమె మంటలలో చిక్కుకుంది. ఒళ్లు కాలింది. మరణించింది. (ఎక్కువమంది గుడిసె కూడా తగులబడింది) యిక్కడి పోలీసు (పధానకార్యాలయానికి చేరిన సమాచారం ననుసరించి తెలుస్తున్నది,

ఇటలీ ప్రభుత్వం రాజీనామా

రోమ్, మార్చి 3 : ఇటలీ మిశ్రమప్రభుత్వం నిన్న రాజీనామా చేసినట్లు (ప్రకటించింది. ఇటలీ వారాలలో ఐరోపాలో పడిపోయిన ప్రభుత్వంలో యిది మూడవది.

కడప కాల్వులకు కారకులపై చర్య : ముఖ్యమంత్రి హామీ

(స్వకీయ విలేఖరి)

కడప, మార్చి 3 : కడపలో గత సంవత్సరం మార్చి 19న ఎన్. జి. ఒ. లు తాత్కాలిక భవనంలో జరిగిన పోలీసు కాల్పులకు కారకులయిన అధికారులపై చర్య తీసుకొనడానికి రాష్ట్రప్రభుత్వం వెనుకాడదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ ఒక బహిరంగసభలో (ప్రసంగిస్తూ తెలిపుజేసినారు.

(ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము ఆందోళన సందర్భంలో పోలీసు కాల్పులకు గురి అయి, మరణించినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి తమ ప్రభుత్వము సంకల్పించిందని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రప్రభుత్వం చేబట్టిన అన్ని కార్యక్రమాలలో (ప్రజలందరూ పాల్గొనాలని, రాష్ట్ర ఎరిస్థితిని గురించి (ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత తమపై ఉన్నందున తమ పర్యటనలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

అందరికి న్యాయం చేకూర్చవలసిన బాధ్యత కూడా తమపై ఉన్నదనీ, తమ భుజస్కంధాలపై నున్న గురుతర బాధ్యతను తప్పక నెరవేరుస్తామని ఆయన (ప్రజలకు వాగ్దానం చేశారు.

ఈ రాష్ట్రం కేవలం వ్యవసాయికంగానే (ప్రగతిని సాధించటం సాధ్యంకాదని, పారిశ్రామికంగా కూడా అభివృద్ధిని సాధించవలసిన అవసరము ఉన్నదంటూ, తమ శంకుస్థాపన చేసిన సహకార ఎక్కెరు ఫ్యాక్టరీ గురించి (ప్రస్తావించి, నిరుద్యోగులయిన విద్యావంతులకు ఉపాధి కల్పనకై తమ (ప్రభుత్వము ఆహార్యశాలు కృషి చేస్తున్నదని, పారిశ్రామిక రంగంలో ఉపాధికల్పనకు ఎక్కువ అవకాశం ఉన్నందున అనేక పరిశ్రమలను స్థాపించడానికి తాము (ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

వెనుకబడిన (ప్రాంతాల అభివృద్ధికి, వెనుకబడిన కులాలు, వర్గాల వారి సంక్షేమానికి (ప్రాంతీయ అభిమానం లేకుండా తమ కృషి చేస్తామని శ్రీ వెంగళరావు అన్నారు. నిష్పక్షపాతంగా యీ రాష్ట్రాన్ని పరిపాలించాలనే లక్ష్యంతో తమ నాయకత్వాన్ని చేపట్టామని కూడా ఆయన జన్నారు.

అంతకుముందు రాష్ట్ర కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వేంకటనారాయణ, పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి (ప్రసంగిస్తూ ఉంటే (ప్రజలలో నుండి అరుపులు, పిల్లి కూతలు రావటం మూలంగా అర్థాంతరంగా వారి ఉపన్యాసాలను నిలిపివేయవలసి వచ్చింది.

బహిరంగ సభాస్థలిలో (బహ్మాండమైన పోలీసు బందోబస్తు చేయడం (ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాగి రెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ వెంగళరావు, వేంకట నారాయణ, శ్రీ జనారెడ్డిగార్లకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హస్సిముల్ చౌదరి వందనాలర్పించారు.

డాక్టరు కబుర్లు

గుండె ఆగిపోవటం

తరచూ పేపర్లలోను, ఇటీవల్రా ఒక స్మాల్గా గుండె ఆగిపోయి చనిపోయారని చదివి లేక వూసి వుంటారు.

హృదయమునకు నెత్తురు సరఫరా ఆగిపోవటం వల్ల ఇలా జరుగుతుంది.

ఇల్లా జరగటానికి కారణాలు ఎమిటి ?

హృదయమునకు నెత్తురు సరఫరాచేసే రక్తనాళం అడ్డుపడటం, హృదయము యొక్క పైపొరలోనీరు నేరటం, ఎక్కువ రక్తప్రవాహము, శరీరంలో ఏర్పడగల 'షాక్' (నెత్తురు కొన్ని భాగాలలో కేంద్రీకరింపబడం హృదయమునకు సరఫర తగ్గటం), మత్తు మందు ఇచ్చేటప్పుడు, అపరేషన్లు చేసేటప్పుడు, శరీరానికి పదని మందులు వాడినప్పుడు, ఎలక్ట్రిక్ షాక్ తగిలినప్పుడు, ఇంకా కొన్ని ఇతర కారణాల వల్ల 'గుండె' పని చేయటం ఆగిపోవచ్చును.

రోగులను చూసిన వెంటనే ఇలా జరిగిందని తేల్చి చెప్పవచ్చును. పల్స్ కొట్టకపోటం, గుండె కొట్టుకోవటం ఆగిపోయింది. శరీరం పాలిపోవటం. (క్రమేణా వూపిరి పీల్చటం ఆగటం, స్పృహ తప్పటం ఇలా వచ్చిన వారిలో (క్రమంగా కనబడే మార్పులు.

ఇలా వచ్చినప్పుడుఏం చెయ్యాలి?

హృదయం మీద చేతులతో రాయటం, కాళ్లను పైకి ఎత్తటం, కృత్రిమంగా వూపిరి తిత్తులను పని చేయించటానికి, చాతిమీద నిముషమునకు 60 నుంచి 80 వరకు గట్టిగా నొక్కుతూవదలటం (ఆర్టిఫీషియల్ రెస్పిరేషన్) లేక నోటిలో— నోరుపెట్టి గట్టిగా గాలి (క్రమంగా ఊదటం వెంటనే చెయ్యగల (పథమ చికిత్స.

రోగికి ఎక్కువ గాలి తగిలేటట్లు చేసి, ఆక్సిజన్ ఇవ్వటం ముఖ్యం. బ్లడ్‌ప్రెషర్ తగ్గినప్పుడు 'అడ్రినలిన్' ఇంజక్షన్ రక్తనాళం ద్వారా ఎక్కించాలి.

రోగిని త్వరగా ఎక్కువ ఆలస్యం కలిగించకుండా ఆస్పత్రికి చేర్చాలి. అక్కడ ఆక్సిజన్, పెథిడిన్ వైద్యులు ఇస్తారు.

తరచు ఇ. సి. జి., బ్లడ్‌ప్రెషర్ తనిఖీ చేయటం వల్ల రోగస్థితి తెలుస్తుంది.

గుండెనెప్పి వచ్చినప్పుడు-హృదోగమని తెల్సుకోవటంఎలా ?

గుండె (చాతిమీద) నెప్పి వున్నప్పుడల్లా హార్ట్ "పెయిన్స్" అని అర్థం కాదు. ఆ నెప్పి గుండెకి సంబంధించినదా కాదా అని తెలుసుకోవటం ముఖ్యం. దీని వైద్య పరీక్ష ద్వారా, ఇ. సి. జి., తీయటం ద్వారా నిర్ధారించ వచ్చును.

కసారి 'హార్ట్ అటాక్' వచ్చిన వారు తీసుకోవలసిన జాగత్రలు:

ఎక్కువ శ్రమ కలిగించే పనులు చెయ్యకపోవటం, మానసిక అందోళనకు గురికాకుండా చూసుకోవటం, తరచూ ఇ. సి. జి. పరీక్షలు చేయించుకోవటం, వైద్యుల పర్యవేక్షణలో వారు చెప్పిన మందులు వాడటం, ఇతర రోగాలు వున్నప్పుడు తగిన చికిత్స చేయించుకోవటం ఈ రోగం ఒకసారి వచ్చినవారు తీసుకోవలసిన జాగ్రత్తలు. ఆహారంలో ఎక్కువ క్రొవ్వు పదార్థములు, వుప్పు కూడదు.

—డా కె. వెంకటేశ్వరరావు

అబాయి పుట్టినరోజు

తెలుగమ్మాయిని కర్ణాటకం గుర్తించి, ఆమెకు బ్రహ్మరథం పట్టిన తరువాత మన వాళ్లు ఆమెను చేరదీసి, వేషాలు యిచ్చి ప్రోత్సహించారు. ఆమె యిప్పుడు తెలుగు తారలలో ముఖ్యస్థానం వహిస్తున్నది. ఆమె ప్రగతికి అనుక్షణం కృషి చేసిన వ్యక్తినే భర్తగా పొందింది. అన్యోన్య దంపతులుగా జీవితాన్ని సాగించే వాళ్లకు ఒక అబ్బాయి పుట్టాడు. మూడు ఏండ్లనాటి మాట యిది.

ఆ చిరంజీవిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ బంగారు కలలు కంటున్నారు వేసు చెప్పిన దంపతులు. ఆ దంపతులు వేరెవరో కాదు—జయంతి, వేణేటి.

వాళ్ల అబ్బాయి చిరంజీవి కుమార్ పిల్లవాడి యిరవై ఏడువ తన నాలవ పుట్టిన రోజును, బాలాజీ కళ్యాణమండపంలో వైభవంగా జరుపుకొన్నాడు. నెంద లాది పసిపిల్లలు అతడితో ఆడుకుంటూ, కాలక్షేపం చేశారు. జయంతికి కావలసినవాళ్లు వేణేటికి తెలిసిన వాళ్లు, పాత్రికేయులు వచ్చి చిరంజీవిని ఆశీర్వదించారు.

కుర్రాడికి అచ్చంగా వాళ్ల అమ్మపోలికలు వున్నాయి. తల్లి ముఖంగొన్న కుమారుడు అర్థమైనంతగుడు అంటారు మన పెద్దలు. ఈ పసివాడు ఏ శాఖలో గొప్పవాడవుతాడో వేచి చూడాలి.

దినఫలం

4-3-1974· సోమవారం

శక సం. 1895 ఫాల్గుణ మాసం 13

* మేషం:—సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. పట్టణ సాంగత్యం లభిస్తుంది
* వృషభం:— సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. (ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.
* మిథునం:—వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విలువ వస్తువులు కొంటారు
* కర్కాటకం:— ఉద్యోగంలో ఎవరి నమ్మడం తగదు. మీ తాలూకు వస్తువులు పోయే (ప్రమాదం ఉంది.
* సింహం:—నూతన విషయాలను తెలుసుకొంటారు. సాహసికవ్యవహారాలు బాగుంటాయి మిత్రుల సహకారం లభిస్తుంది
* కన్య:—ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది పుణ్యకార్యాలు చేస్తారు. (ప్రయాణాలు వాయిదపడతాయి.
* తుల:—వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది
* వృశ్చికం:—కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి (ప్రయత్నిస్తారు అనవసరమైన వ్యయం పెరుగుతుంది
* ధనుస్సు:—రావలసిన డబ్బు అందుతుంది మీ ఆలోచనలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.
* మకరం:—అడంబర కనం వ్యయం చేస్తారు. పాటవారిలో మాటపట్టింపులు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు
* కుంభం:—మీ కార్యక్రమాలు బాగుంటాయి. విలువ వస్తువులు కొంటారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.
* మీనం:—స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటు తగదు. (ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది

- మహీ !

మాఊరిసమస్య

జి. ఎల్లంటి కొరత

(10రూ. లు బహుమతిపొందినలేఖ)

ఎవరికయినా పాలాత్రగా జబ్బు చేస్తే చికిత్స చేసేందుకు మా వూరిలో అనువత్ర లేదు. నెల్లూరికి వెళ్లాలి. దీనికి తగిన రవాణా సదుపాయాలు లేవు.

కె. అతిశేషారెడ్డి, కొత్తవెల్లంటి పోస్టు, వయా విటువూరు, నెల్లూరు జిల్లా.

చదువుల సమస్య

మా గ్రామానికి గ. ఉపాధ్యాయులు లేరు. బడి వారానికి రెండు రోజులు మాత్రమే తెరిచి ఉంటుంది. చదువులు చెడిపోతున్నాయి.

ఎ. కృష్ణారావు, అన్నపూర్ణమ్మకుమారుడు, పైలాద గ్రామం, పాతపెక్కలి పోస్టు, పెక్కలి తాలూకా, శ్రీ కా. జి.

గంటల పంచాంగం

శ్రీ (ప్రమాదివాన సం. ఫాల్గుణ. శు. ఏకాదశి.

1974 వ సం. మార్చి 4 : సోమవారం సోమ ; శు. ఏకాదశి: రా. 3.42, ఆర్ద్ర: ప. 7.07, పునర్వసు తె. 5.08, వర్జ్యం: శా. 6.07 మొదలు 7.35 వరకు.

1974 వ సం. మార్చి 5 : మంగళవారం. మ గ: శు. ద్వాదశి రా. 12.4 వ్యయ రా. 2.53 వర్జ్యం: ప. 12.2 మొదలు 1.42 వరకు.

కేరళలో కాంగ్రెస్ - ముస్లింలీగ్ తగాదాలు

కోజికోడ్, మార్చి 3 : కేరళలో ముస్లిం లీగు — కాంగ్రెస్ పార్టీలమధ్య విభేదాలు నానాటికీ విషమిస్తున్నందున, అక్కడలచ్యుత మీనన్ మంత్రివర్గం రాజీకీయ (ప్రతిష్టంభనకు గురికాగలదన్న వదంతులు వ్యాపించాయి. ఈ రెండు పార్టీలమధ్య వివాదాంశాల చర్చకుగాను వచ్చే ఆదివారం లీగురాష్ట్ర సంఘ సమావేశం జరగనున్నది. ఈలోగా ముస్లిం లీగులోని రెండు వర్గాలమధ్య సామరస్య సాధనకు కృషి సాగుతున్నది.

యు. డి. ఎఫ్ కిలో (ప్రధానమంత్రి, ఇతర కాంగ్రెసు నాయకుల ముస్లింలీగుపై చేసిన నిశిత విమర్శలకు ఉమర్ బఫకీవర్గం తీవ్రమైన అభ్యంతరం చెబుతూ రాష్ట్ర కాంగ్రెస్— లీగులమధ్య సామరస్యం గురించి పునఃపరిశీలన జరగాలని కోరుతున్నది. కాని శ్రీ అబ్దుల్లా కోయవర్గం మాత్రం కేరళలో సంకీర్ణమంత్రివర్గం కొనసాగాలని కోరుతున్నది. కాంగ్రెస్ వ్యతిరేక ముసుగులో కొందరు లీగునాయకులు మార్క్సిస్టులు తదితర (ప్రతిపక్షాల ఎద్దతుతో అచ్యుత మీనన్ మంత్రివర్గ పతనానికి (ప్రయత్నిస్తున్నారని కూడా ఈ వర్గం ఆరోపిస్తున్నది.

ఇలా తగాదా పడుతున్నారు. కేరళ ముస్లిం లీగులోని విభిన్న వర్గాలమధ్య రెవిన్యూమంత్రి శ్రీ జేటీజాన్ పెక్కుసార్లు సమాలోచనలు కొనసాగించినా, వారి మధ్య తగాదాలు సమసిపోలేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. రాష్ట్ర పార్టీ సమావేశం వచ్చే ఆదివారం జరగవలసివుంది. దానిని వాయిదా వేయడానికి ముస్లింలీగు నాయకులు అంగీకరించడంలేదు. అసెంబ్లీ బడ్జెట్టు సమావేశాలప్రారంభ అయినా ఈ సమావేశం వాయిదా పడితే కేరళ సంకీర్ణ మంత్రివర్గానికి ముప్పు వుండదని మంత్రి సి. హెచ్. నాయకులు భావిస్తున్నారు. ముస్లింలీగులోని రెండు వర్గాలు తగాదాతో కేరళ మంత్రివర్గంలో (ప్రతిష్టంభన ఏర్పడటానికి అవకాశం కలిగించరనే ఆశాభావం అధికార పార్టీల సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెస్‌కు బలహీనవర్గాల పూర్తి మద్దతు

విజయవాడ, మార్చి 3 : కృష్ణానదీ జలాల వివాదంపై బచవత్ ట్రిబ్యునల్ తీర్పుపై నిన్న యిక్కడ జరిగిన పదన్నుకు శ్రీ పి. ఎ. చౌదరి అధ్యక్షత వహించారు.

శ్రీ నడింపల్లి పరమేశ్వరరావు (ప్రారంభోపన్యాసం గావించారు. ఆంధ్రులు లోగడ కూడా కృష్ణా జలాలను పూర్తిగా వినియోగించుకోలేదని 1950 (ప్రాంతంలో వివాదం రాగా 1951లో ఒప్పందం కుదిరిందని శ్రీ పి. ఎ. చౌదరి పేర్కొన్నారు. నదీజలం 750 శతకటి ఘనపుటడుగులు ఉంటుందని కేస్లా అంచనా అని, ఉపయోగించినది పోగా మిగిలినది 900 శతకటి ఘనపుటడుగుల జలాలు ఉంటాయని అందున ఉమ్మడి మద్రాసుకు 47 శాతం హైదరాబాద్‌కు 28 శాతం కేటాయించడం జరిగిందని అన్నారు.

బచవత్ సంఘంవారి తీర్పు (ప్రకారం 38 శాతం వాటా వస్తుందని అంటున్నారని కాని వాస్తవంగా పరిశీలిస్తే మొత్తం నీటిని 2060 శతకటి ఘనపుటడుగులకు లెక్కతేల్చి అందు మహారాష్ట్ర, కర్ణాటకలకు 1200 శతకటి ఘనపుటడుగులు కేటాయించి మిగిలినదానిలో 800 శతకటి ఘనపుటడుగులకు మించకుండా ఆంధ్ర (ప్రదేశ్‌కు కేటాయించారని శ్రీ చౌదరి వివరించారు.

ఒక రకంగా పరిశీలిస్తే ఆంధ్రకు నీరు (ప్రయోజకాని పరిస్థితి ఏర్పడగలదన్నారు. అందువల్ల ఈ అవార్డును సవాలు చేయవలసింది గా రాష్ట్రప్రభుత్వాన్ని కోరాలి లేదా (ప్రజలు సవాలు చేయాలని ఈ విషయాలను (ప్రజలకు వివరించాలని అయన అన్నారు.

శ్రీయుతులు కె. కృష్ణమోహనరావు, తుమ్మల చౌదరి, ఎం. వి. రామమూర్తి, (ప్రభృతులు (ప్రసంగించారు. కన్వీనరు శ్రీ టి. బాలకోటేశ్వరరావు స్వాగతం పలికారు.

———:o:———

తిరువేంద్రం, మార్చి 3 : కేరళకు మార్చి నెలకు 70 వేల టన్నుల బియ్యం—ఎనిమిదివేల టన్నుల గోధుమలను కేంద్రం కేటాయించింది. కాని కేరళకు 80—85 వేల టన్నుల బియ్యం అవసరం.

ప్రజల మధ్య అవగాహనకు భాషల వినియోగం: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 3 : భారతీయ భాషలన్నీ (ప్రజల మధ్య ఐక్యత, అవగాహన పెంపొందడానికి తోడ్పడాలని, సంకుచితమైన పక్షపాత ధోరణి అలోచనలను పురికొల్పరాదని (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పేర్కొన్నారు.

దేశంలో జరుగుతున్న మార్పులను భాషలు గుర్తించాలని, శ్రీమతి గాంధి కోరారు. భాషా సమస్యపై (ప్రజల మధ్య ద్వేషం లేదా విభేదాలు ఏర్పడడానికి వీలులేదని ఆమె అన్నారు

జమీయత్ ఉర్దూ (అలిఘర్) (ప్రత్యేక స్నాతక్ ఉత్సవంలో (ప్రసంగిస్తూ ఆమె పై విషయాలు తెలిపారు. "ఉర్దూ భాషకు ఆమె చేసిన మహోన్నత సేవలకు గుర్తింపుగా" జమీయత్ ఉర్దూ ఉపాధ్యక్షుడు డాక్టర్ రఫీక్ జకారియా ఆమెకు "డక్టర్—ఎ— అదబ్" (సాహిత్య డాక్టరేట్) గౌరవ పట్టాన్ని (ప్రదానం చేశారు.

జమియా నుంచి తొలిగా ఆమెకే ఈ గౌరవం లభించింది.

ఉర్దూ భాషను ముస్లిముల భాష అని పేర్కొనేవారు ఆ భాషకు, దాన్ని తెలిసిన వారికి అన్యాయం చేస్తున్నారని శ్రీమతి గాంధి అన్నారు. ఉర్దూ ఏతాతీత తత్వపు భాష అని, స్వాతంత్ర్యోద్యమంలో అది విశిష్టమైన పాత్ర నిర్వహించిందని ఆమె చెప్పారు.

ఒక భాషలోని పదాలను మరొక భాషలో కలుపుకోవడానికి వెనుకంజ వేయవలసిన పనిలేదని ఆమె తెలిపారు.

భాషకు వాంఛిత స్థానం లభించాలంటే (ప్రజలు స్వచ్ఛందంగా, సంఘటితంగా కృషి చేయడం అవసరమని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. ఉర్దూ కి సం కేంద్ర, రాష్ట్ర (ప్రభుత్వాలు తాము చేయుగలిగింది చేస్తున్నాయని, అయితే (ప్రజలు, విద్యాసంస్థలు, యువజనులపై గురుతర బాధ్యత ఉన్నదని ఆమె వివరించారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 3 : భరత్—బంగ్లాదేశ్ మధ్య సాంకేతిక సహకారానికి సంబంధించిన సమాలోచనలకుగాను ఇరాక్ నుంచి ఉన్నతాధికార సంఘం ఒకటి ఇక్కడికి వచ్చింది.

లిబరల్స్ మద్దతుతో ప్రభుత్వ స్థాపనకు ఎడ్వర్డ్ హీత్ యత్నం

లండన్, మార్చి 3 : గురువారంనాటి సార్వత్రిక ఎన్నికలలో మెజారిటీ సాధనలో విఫలమయిన (ప్రధాని ఎడ్వర్డ్‌హీత్ లిబరల్ పార్టీ నాయకుడు జెర్మీథోర్పె మద్దతును నిన్న కోరారు. అయితే ఏపక్షం కూడా ఎలాంటి ఒడంబడికలకు రాలేదని ఉభయులు చెప్పారు.

ఎడ్వర్డ్‌హీత్— జర్మి థోర్పెలు 80నిమిషాలపాటు 10 డౌనింగ్ వీధిలోని హీత్ కార్యాలయంలో సమావేశం జరిపారు.

(ప్రస్తుత పరిస్థితిపైన (ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించగల సత్వరపాలన ఏర్పాటు అవసరతను గురించి వీరు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నారని హీత్ కార్యాలయం నుంచి వెలువడిన (ప్రకటన తెలియజేసింది.

ఇకముందు చర్చలు ఏ (ప్రాతిపదికపై జరగాలన్న విషయం పరిశీలనను తమ తమ కన్వర్వేటివ్, లిబరల్ పార్టీల సభ్యులకు వారి అభిప్రాయాలను వివరించడానికి ఉభయులు అంగీకరించారు.

లిబరల్ పార్టీ వారితో ఒక ఒప్పందం కాక సంకీర్ణం కుదుర్చుకొనడం ద్వారా కన్వర్వేటివ్ పార్టీ అధికారంలో కొనసాగేట్టు చేయాలని శ్రీ హీత్ (ప్రయత్నిస్తున్నట్టు రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

అయితే ఈ (ప్రయత్నాన్ని లేబర్‌పార్టీ వ్యతిరేకించవచ్చునని తెలుస్తోంది. తాను (ప్రభుత్వ స్థాపనకు సంసిద్ధంగా వున్నానని, పార్లమెంటు ఆమోదంకోసం తాను (ప్రయత్నించగలనని లేబర్‌పార్టీ నాయకుడు హెరాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(నివాసములు శాఖ / రహదారులు భవనములు)

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము ప్రజాపనులశాఖ / రహదారులు భవనములు ఏలూరు సర్కిలు ఏలూరు

టెండరు నోటీసు నెం. 14 / టి-74 తేది 14-2-74

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలుచేసిన టెండర్లు, యల్.యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ నుదహరింపబడిన క్లాసులక్రింద, (ప్రజాపనులశాఖ / రహదారులు—భవనములు) లో నమోదుఅయిన కంట్రాక్టర్ల నుండి, సూపరింటెండింగు ఇంజనీరు, (ప్రజాపనులశాఖ / రహదారులు—భవనములు / ఏలూరు సర్కిలు—ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు ది. 4—4—74 తేది (భారతకాలమాన ప్రకారము) మధ్యాహ్నం గం. 3.30 నిమిషముల వరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం 3—40 ని.లకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కాంట్రాక్టర్లు, టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొనే తరళాదుతో, వారియొక్క నమోదువత్రమును జతపర్చి దాఖలు చేయవలయును.

ప్రతిపని ధరావతు సొమ్ము (Earnest Money Deposit) లేని టెండర్లు తిరస్కరింపబడును.

క్రమసంఖ్య	పని యొక్క పేరు	స్పెషల్ ఇంజనీర్ ఆఫ్ టెండర్స్	టెండరు ఖరీదు	ప్రతిపని ధరావతు సొమ్ము: టెండరు తేదీ	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరు తేదీ	కంట్రాక్టు కాలపరిమితి
1	2	3	4	5	6	7	8
1.	బాపట్ల— వెల్లటూరు రోడ్డు కి.మీ 36 లో (మై 33/1 గుంటూరు— రేపల్లె రోడ్డు) వెల్లటూరు చానలుమీద వంతెన పునఃనిర్మాణము చేయుట.	గుంటూరు	రు. 105/—	రు. 4650/—	రు. 3100/—	12 నెలలు	1 నుండి 11 మార్చి వరకు
2.	రేపల్లె — పిట్టలవారి పాలెం రోడ్డు కి.మీ. 22.5 నుండి (మై 14/0) రేపల్లె—నిజాంపట్నము రోడ్డు కి.మీ. 20.1 వరకు (మై 12/4) పున్న రోడ్డు కి.మీ. 0.00 నుండి 5.821 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	రు. 105/—	రు. 8100/—	రు. 5400/—	12 నెలలు	1 నుండి 11 మార్చి వరకు

టెండరుషెడ్యూళ్లకొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు, (ప్రజాపనుల శాఖ (రహదారులు—భవనములు ఏలూరు సర్కిలు ఏలూరు వారికి 20—3—74 న తేదీ సాయంత్రం 5 గం.ల వాటికి లేదా అతర్వుగాని పోరుట్టు పంపవలయును. పై దరఖాస్తుతో పాటుగా, పైన తెలియపర్చబడిన, టెండరు షెడ్యూలు ఖరీదు (ఎటువంటి పన్నీతులు లేకా వాసన యివ్వబడును) "All Other Remittances to the credit of Executive Engineer" వారి ఖాతాలోకి చెల్లించి, అందుమీదట పొందిన చలాన దాఖలు చేయవలయును.

టెండరుషెడ్యూలు ఖరీదుగా Demand Drafts స్వీకరింపబడవు.

టెండరుషెడ్యూళ్లు ది. 25—3—74 నుండి ది. 29—3—74 వ తేదీ వరకు కార్యాలయము పనిచేయు దినములలో సాయంత్రం గం. 5—00కు యివ్వబడును.

ముఖ్య గమనిక :— టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకోవలయును.

ఏలూరు
తేది 1—2—74

యస్. యస్. రావు,
సూపరింటెండింగు ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషను (ఆర్ & బి) డిపార్టుమెంటు

సూపరింటెండింగు ఇంజనీర్, ఇరిగేషను (ఆర్ & బి) కాంటర్ వర్క్సు సర్కిల్, పి. నెం. 6-2-912, హైదరాబాద్, హైదరాబాద్ - 500004, (ఎ. పి.)

టెండరు నోటీసు నెం. 19, తేది 14—2—73

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు ఆర్&బి, వాటర్ వర్క్సు సర్కిల్, హైదరాబాద్ వారిచేత కైరతాబాద్, హైదరాబాద్—500004 వారి ఆఫీసునందు, ఎల్ యస్. కాంట్రాక్టు పద్ధతిపై రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండరును తేది 26—3—1974 నాడు సా. 3—30 గంటలవరకు దాఖలు చేసికొనబడును.

పనుల నెం.	పని పేరు	ఇ. ఎం. డి.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్. & బి.	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు కాల పరిమితి
1.	ఎం డబ్ల్యు ఎస్ ఎస్ డివిజన్ అల్వాల్ (హైదరాబాద్) నందు భూమి మట్టములో 2.7 ఎం జి కపాసిటీ ఆర్.సి.సి. రిజర్వాయరు నిర్మించుట.	రు. 12,000	కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.3 మంజీరా వాటర్ సప్లయి స్కీము	రు. పై. 41—20	12 నెలలు

2. టెండర్లు అదే దినమున సాయంత్రము 4 గంట (బి.ఎస్.టి.)లకు సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్. & బి. వాటర్ వర్క్సు సర్కిల్ వారిచేగాని లేక వారి ప్రతినిధిచేగాని తెరువబడును.

3. టెండరు డాకుమెంట్లకొరకు విరజాస్తులు, చలానాతో పాటు అందుకొనుటకు ఆఖరు తేది 20—3—1974.

4. టెండరు డాకుమెంటు పొందగోరువారు వారిని సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్. బి. వాటర్ వర్క్సు సర్కిల్, హైదరాబాద్—500004 వారి ఆఫీసునుండి ఆఫీసు పనివేళలలో తేది 21—3—1974 నుండి 25—3—1974 రెండు దినములు వరకు) వరకు ఆఫీసు పనిదినములలో పొందవచ్చును. ఇందుకై టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద సరళ పనికి ఎదురుగా తెలుపబడిన మొత్తమును 'U' Remittances - W. D. Remittance II. Other Remittances item adjustable towards the cost of Tender Schedules అను ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పిడబ్ల్యుడి ఆర్.బి కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 3 మంజీరా వాటర్ సప్లయిస్కీము హైదరాబాద్ వారికి చెల్లించబడవలసి పొందిన చలానా దాఖలు చేయవలెను. టెండరు డాకుమెంట్లు పోస్టుద్వారా పంపబడవలసిన యెడల టెండరు డాకుమెంట్ల ఖరీదుతో కూడా అదే ఖాతాకు అదనపు మొత్తము రు 10 చెల్లించి పొందిన చలానా దాఖలు చేయవలెను. ఈ సొమ్ము యేస్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు.

5. ఆలస్యముగా అందుకొనబడిన టెండర్లు, తక్కువ ఇ.ఎం.డి. చలానాలతో వచ్చిన టెండర్లు నిరాకరింపబడును. ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము బజానాలోగాని, లేక స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌నందుగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాయందుగాని Revenue Deposit అనే ఖాతాకు జమకట్టి సదరు చలానా టెండరునకు జతపర్చవలెను. ఇ.ఎం.డి. కరెన్సీ నోట్లుగా లేక పబ్లిక్ సెక్యూరిటీలుగా లేక డిమాండ్ డ్రాఫ్టులుగా లేక టెండర్లతో అనుమతించిన డిపాజిట్టుగా పంపిన యెడల అట్టి టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

6. టెండర్లు తమ రేట్లను అక్షరములలోను మరియు అంకెలలోను తప్పక కోట్ చేయవలెను. మరియు ఒక్కొక్క అయిటెముయొక్క మొత్తములను కూడా వారు తెలియజేయవలెను.

7. తగినట్టి ఇన్‌కంటాక్సు అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లను టెండరునకు జతపర్చవలెను.

8. ఏ కారణములను తెలుపకుండానే సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్. బి. వాటర్ వర్క్సు సర్కిల్ హైదరాబాద్ ఏటెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.

9. టెండరు షెడ్యూళ్ళు కొనుటకై పంపు దరఖాస్తుతో కూడా టెండరర్లు యీ క్రింద తెలుపబడిన వివరములు తెలుపగోరదమై వది.

(i) క్లాస్ II లేక అంతకుపై బడిన కంట్రాక్టరుగా రిజిస్టరై యున్నట్టి అర్హతాపత్రి.

(ii) ఆ యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే సర్టిఫై చేయబడి, యీ డిపార్టుమెంటునందు గడచిన 2 యేండ్లలో చేసి యున్నట్టి పనుల వివరములు.

(iii) ఆ యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే సర్టిఫై చేయబడి, ప్రస్తుతము చేపట్టియుండున్న పనుల వివరములు.

(ఆర్. ప్రకాశరావు)
సూపరింటెండింగు ఇంజనీరు ఆర్&బి.
వాటరు వర్క్సు సర్కిల్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

టెండరు నోటీసు

Specification No. TLCH/HC/F41/73—74/III/74 dt. 26-2-74

1973—74 సంవత్సరమునకు తెల్లకాగితము, లెడ్డరు పేపరు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండర్లను యీ క్రింది సంతకపుదారుడు కోరుతున్నారు. టెండర్లు 21—3—1974 సా. 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు 21—3—74 తేదీన సా. 4 గంటలకు హాజరయిన టెండరర్లు లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

టెండరు స్పెసిఫికేషను కాపీలను ఒక్కొక్కటికి రు. 5—15లు (అయిదు రూపాయలు, పదిహేను పైసలు మాత్రం) చెల్లించి అన్ని పని రోజులలోనూ 2—3—74 నుండి 16—3—74 వరకు యీ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. ఈ డబ్బును డిమాండు డ్రాఫ్టు ద్వారా "ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, కరెంటు అకౌంటు (రిసిప్ట్స్) నెం. IV అన్ టి. ఎల్. పి. సర్కిల్, హైదరాబాద్" పేర్న స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, గన్ పౌండ్రీ హైదరాబాద్ బ్రాంచి మీద డ్రా చేసి దాఖలు పరచవలెను. ఇతర విధములయిన చెల్లింపులు అమోదించరు. స్పెసిఫికేషన్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలో వాపసు యివ్వరు.

స్పెసిఫికేషనులు తీసుకొనుటలో పోస్టల్ బాధ్యతలలో సహా ఎట్టి ఆలస్యములకు యీ ఆఫీసుకు బాధ్యత లేదు.

ధరావతు పూర్తి మొత్తమునకు డిమాండు డ్రాఫ్టును టెండరుకు జతపరచవున్నను, సదరు డిమాండు డ్రాఫ్టును టెండరుకు జతపరచిన విషయము మరియు బోర్డు చెల్లింపు షరతులు అంగీకరించినట్లు టెండరు కవరుమీద స్పష్టంగా వ్రాయకున్నను సదరు టెండర్లు అంగీకరింపబడవు. తేది 21—3—74 మధ్యాహ్నం 3 గంటలకు తరువాత అందు టెండర్లు నిరాకరింపబడును. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను నిరాకరించు హక్కు యీ క్రింది సంతకపుదారునికి గలదు.

Phone No. 32017 & 36509
Grams : SETLICON

సూపరింటెండింగ్ ఇంజినీర్,
టి. ఎల్. పి. సర్కిల్, హైదరాబాదు.

కాకినాడ మునిసిపాలిటి, కాకినాడ.

టెండరు నోటీసు నెం 18 73-74 తేది 28-2-74

ఈ క్రింద తెలియపరచిన పనులకు కాకినాడ మునిసిపాలిటీ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు గారి లేక వారి ప్రతినిధిగేగాని సీలుచేసిన టెండర్లు 21—3—1974 సా. 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్ల నిబంధనలను ప్రతి అయిటెమునకు ఎదురుగా తెలిపిన ఖరీదునకు కాకినాడ మునిసిపల్ ట్రెజరీలో రొకముగా లేక మని ఆర్డరు ద్వారా 21—3—1974 మధ్యాహ్నము 12 గంటల వరకు చెల్లించి, కాకినాడ మునిసిపల్ ఇంజినీర్ వారి ఆఫీసులో ఫారములు పొందవచ్చును. ప్రతి అయిటెమునకు కెడు గా తెలిపిన ధరావతు మొత్తమును రొకముగా లేక మని ఆర్డరు ద్వారా 21—3—74 మధ్యాహ్నం 2 గంటలలోగా చెల్లించవలెను. డిమాండు డ్రాఫ్టును అమోదించెదరు కాని చెక్కులను స్వీకరించరు. ధరావతు చెల్లించబడిన టెండర్లు అమోదింపబడవు. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కౌన్సిలుకు లేదా కంట్రాక్టు కమిటీకి హక్కు గలదు.

వ.నెం.	పని పేరు	షెడ్యూలు ఖరీదు	ధరావతు
1.	ఎం. జి. ఎస్. రోడ్డునకు కొండయ్యపాలెం పబ్లిక్ శ్మశానం నుండి నర్సమరం వెళ్లే రోడ్డు జంక్షన్ వరకు తారి మెటలింగ్ చేయుట.	రు. పై. 15—45	రు. 1460
2.	మహమ్మదాలి వీధికి నూకాలమ్మ వీధి జంక్షను నుండి రాజారావుమోహన్‌రాయ్ రోడ్డు జంక్షన్ వరకు బి. టి. సర్ఫేస్ తారి చేయుట.	10—30	670
2.	వెంకటనారాయణవీధికి బ్రాడి వీధి నుండి పి.ఆచ్యుతపురం రైల్వే కాలనీ క్రాసింగ్ వరకు ప్రత్యేక మరమ్మతులు.	10—30	1035
4.	మునిసిపల్ ఆఫీసుకు వర్కిచర్ సరఫరా చేసి తెలివరి యిచ్చుట. (రేడియో మరియు ఇంకీబీరింగు సెక్షనులకు)	5—15	75
5.	గంజాంవారి వీధికి సుభాష్ వీధి జంక్షన్ నుండి పేరాజా వీధి వరకు ప్రత్యేక మరమ్మతులు.	10—30	650

మునిసిపల్ ఇంజినీర్ అండ్ కమీషనరు
అండ్ స్పెషల్ ఆఫీసర్ ఇన్—చార్జి.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీల్డు టెండరు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో 1, 2 & 3వ తరగతులలో జి.ఓ. నెం. 1077 తేది 10—7—67 ప్రకారము రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లనుండి మాత్రము మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల (Reputed Firms) నుండి సూపరింటెండింగు ఇంజినీరు, ధనకోశ్వరం వారిచే వారి కార్యాలయమునందు 19—3—1974 తేదీ సాయంకాలము 3 గం. ల వరకు తీసికొనబడి అదే రోజున 4 గం.లకు కంట్రాక్టర్లు లేక వారిచే నియమితులయిన ఏజంట్ల సమక్షమున తెరువబడును.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	టెండరు పత్రాల వెలకు అయిన సొమ్ము	టెండరు పత్రాలు అమ్మబడు సమయాలు	టెండరు తేదీలు	టెండరు పత్రములను దరఖాస్తు చేసికొనుటకు ఆఖరు తేదీ	పని పూర్తి చేయు కాలం
1.	మొండికోడు మురుగు కాలువ 0.00 కి. మీ. నుండి 4.50 కి. మీ. వరకు. యింప్రూవుమెంటు చేయుట	లంప్‌సం	రు. 4600	రు. 15.50	13.3.74 నుండి 15.3.74 వరకు	12.3.74	3 నెలలు

3. టెండరు పత్రములు పై పేర్కొనబడిన కాలములో కార్యాలయము పనిచేయు దినములందు, సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

4. టెండరు పత్రములు కావలసినవారు పై పేర్కొనబడిన పైకమును గోదావరి పబ్లిక్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలూరు వారి పేర గవర్నమెంటుకు ట్రెజరీకి P. W. III other remittances ఖాతాకు జమ కట్టించిగాని లేక గోదావరి పబ్లిక్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ధనకోశ్వరము వారి ఆఫీసులో నగదు రూపములో సొమ్ము చెల్లించి, సదరు సొమ్ము బాకు ట్రజరీ చలానాగాని, గోదావరి పబ్లిక్ డివిజను రసీదు గాని టెండరు ఫారమునకొరకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి పంపించే ధరఖాస్తుతో జతపరచవలెను. సదరు చెల్లించిన పైకము తిరిగి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

5. టెండరు ఫారములు వ్యయముగా కంట్రాక్టర్లుగాని వారిచే నియమితులయిన, ఏజంట్లుగాని తీసికొనవలయును. అట్లుగాక పోస్టునందు పొందగోరువారు అదనముగా రు. 4 పై ఖాతాకు జమకట్టి చలానా పంపవలయును. టెండరు ఫారములు పోస్టులో ఆలస్యము అయినగాని లేక అందకపోయినగాని అందులకు యీ దిగువ సంతకముదారు బాధ్యత వహించరు.

6. టెండర్లు డిపార్టుమెంటువారిచే పబ్లిష్ చేయబడిన టెండరు ఫారములలో మాత్రమే వ్రాసి సీలువేసిన కవర్లలో పెట్టి మీద "టెండరు" అని వ్రాయవలయును.

7. 6వ క్లాజు షరతులకు లోబడి మరియు ప్రథమ ధరావతు సొమ్ము బాకు రసీదులు జతపరచబడిన టెండర్లు నిరాకరించబడును.

8. సూపరింటెండింగు ఇంజనీరు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ధనకోశ్వరం సర్కిలు వారికి ప్రత్యేకమైన టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలదు.

(సం) యం. హనుమంతరెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
ధనకోశ్వరం సర్కిలు, ధనకోశ్వరం.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

తప్పక దయచేయండి
సింగరీ కంపెనీవారి
మెరిట్ — కుట్టుమిషనులు
ర్యాలీ-పాన్సు, మిక్చర్లు,
ప్రెషర్ కుకర్లు
పంచాయతిసమితిబిల్డింగ్స్‌లోగల
మా ఆఫీసువద్ద
తే 6.3.74 (బుధవారం) ఉ. 9.00 నుండి సా. 7.00 గం. వరకు ప్రదర్శింపబడును. రు. 50 లు ముందు చెల్లించి, వాయిదా పద్ధతిపై మెరిట్‌కుట్టుమిషన్ ఇవ్వబడును.
రాయల్ గ్యాస్ కంపెనీ,
నుంగంబాక్కం (పోను, నెం. 232)

మిషనరీ

మోడీవారి వద్దకు రండి: శ్రేష్ఠమైన వరసవైన వర్క్‌షాపు మిషనరీ (లేతులు, డ్రిల్లింగులు, వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రైండుండర్లు, షియర్లు, ప్లేట్ (పెన్సులు), ప్రింటింగ్ (ప్రెస్, సామిల్స్ మిషీన్లు పొందండి. దక్షిణ ఇండియా యందంతటా వేలాది సంఖ్యలో ఈ యంత్రములు పనిచేయుచున్నవి. ఐదు ఏండ్లు పూచీ. వందలాది మిషినులు సంసిద్ధముగనున్నవి. మా షో రూమునకు విచ్చేయండి. స్వయంగా సంతృప్తి పొందండి. పైగా పర్చేస్ విధానంకూడా వెంటనే అభించును. 28వ, పోస్ ఆఫీసు వీధి, మదరాసు—1.

మోటార్ ఆక్సిడెంట్ ట్రిబ్యునల్ (డిస్ట్రిక్టు జడ్జి) నెల్లూరు

పిటిషను. 1. పోలిపెట్ల సుబ్బరామయ్య రెస్పాండెంట్లు: 1. డి. కృష్ణన్, 2. ది నూ ఇండియా అస్యూరెన్స్ కం, లిమిటెడ్, మద్రాసు

తన కుమారుడు మరణమునకు నష్టపరిహారము కొరకు పిటిషనును పిటిషనరు దాఖలు చేసియున్నారు. 1వ రెస్పాండెంటు వద్ద కోటీస నిమిత్తం పై దావా 5.3.74 తేదీన లేక వాయిదావేయబడినది. 1వ రెస్పాండెంటు 5.3.74 తేదీన ఉ. 10 గంటలకు కోర్టుకు హాజరుకాక తప్పిన యెడల, యీ కేసు అతనివరోక్షములో తీర్మానింపబడును.

డి. జయప్రదరావు, పిటిషనరుతరపు అడ్వకేట్.

అనంతపురము మునిసిపాలిటి

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన వానిని సప్లయి చేయుటకుగాను తేదీ 18—3—1974 సా. 4 గంటల వరకు ఫారముల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు అదే దినమునాడు సా. 4—30 గంటలకు కమీషనరు వారిచే గాని లేక వారిచే అధికారము పొందిన మరియొక్క వ్యక్తిచేగాని తెరువబడును.

ఏ కారణములను తెలుపక, యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారమును ది కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారు రిజర్వు చేసికొనియున్నారు.

		డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము
1. నీటిసరఫరాను క్లోరినేషన్ చేయుటకై స్టేబుల్ బ్లీచింగ్ పౌడరును సప్లయి చేయుట.	4 టన్నులు	రు. 200

వి. వి. రామపరావు,
కమీషనరు & స్పెషల్ ఆఫీసర్,
అనంతపురం మునిసిపాలిటి

త్వరలో!

చలన చిత్ర చరిత్రలో. అపూర్వమైన అగ్రశ్రేణి హీరోలు నటించిన. గొప్ప 'వార్' చిత్రం! 'బలరాజ్ సహని' చివరి చిత్రం!

హిందూస్థాన్ కి ఖసమ్

సంగీతం: మదన్ మోహన్ దర్శకత్వం: చేతన ఆనంద్ కలర్: ఈస్ట్‌మన్‌కలర్

రాజ్‌కుమార్ : బలరాజ్ సహని : విజయానంద్ అజయ్ సహని

శ్రీ వెంకట రమణా లక్ష్మీ



తుంగభద్రలోకి కృష్ణాజలాల మళ్లింపు: ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 1 : కృష్ణా జలాలను శ్రీశైలం వద్ద తుంగభద్ర ఎగువ కాలువకు మళ్ళించాలని, ఆ కాలువ నీరు అనంతపురం జిల్లాకు పూర్తి ప్రయోజనం కలిగేట్లు వినియోగించాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును నిన్న తాడిపత్రి వద్ద పురపాలకశాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, స్త్రీ సంక్షేమశాఖమంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి కోరారు.

ముఖ్యమంత్రి ఉదయమే కడప నుండి బయల్దేరి తాడిపత్రి వచ్చినప్పుడు ఆయనకు పురపాలక వ్యవహారాలమంత్రి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రిణి స్వాగతం చెప్పి పట్టణ తక్షణ అవసరాలను గురించి తెలిపారు. ఆయకట్టు స్థానికీకరణ పథకం క్రింద భూమితరహాను తరగతుల వారీగా విభజించాలని వారు కోరారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజల అవసరాలు తనకు తెలుసునని, క్రమంగా వాటిని తీర్చగలమని చెప్పారు. అన్ని ఇబ్బందులూ తొలగటానికి మరికొంతకాలం నోపికపట్టవలసిందని ఆయన ప్రజలను కోరారు.

ముఖ్యమంత్రి బృందాన్ని, దారిపొడుగునా ప్రతి గ్రామంవద్దా ప్రజలు ఆపి, వినతి పత్రాలు సమర్పించారు. సింగనమళ్ళ వద్ద తుంగభద్ర ఎగువకాలువ ఆయకట్టుదారులు ఆయకట్టు స్థానికీకరణ వలన తమకు కలిగిన ఇబ్బందులను తెల్పుకున్నారు. రెడ్డివల్లి వద్ద వెయ్యిమంది రైతులు ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ, బారంగ జేయులకు చెందిన 1200 ఎకరాల భూమిలో 800 ఎకరాలు నీత పదేండ్లుగా సాగుచేయకుండా పడి వున్నదని అది తాత్కాలికంగా తీసుకు ఇప్పించ వలసిందని కోరారు. అదేవిధంగా పాలపర్తి శివకు కేటాయించిన 1000 ఎకరాలలో 800 ఎకరాలు వృథాగా పడివున్నదని చెప్పారు.

అనంతపురంలో ఘనస్వాగతం

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, అడ్వాక్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటస్వామి, పార్టీ కార్యదర్శి శ్రీ సోమశేఖర్, రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ జె.బి.సరవణ, మంత్రులు శ్రీ సి.హెచ్. సుబ్బరాయుడు, యం.వి. కృష్ణారావు, శ్రీమతి లక్ష్మీదేవి నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతం అభినందించి. పట్టణం వెలుపలనే వారికి పలు సంస్థలవారు, వ్యక్తుల స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు. అక్కడనుండి వారిని బూపులేని జీపులో పూరేగింపుగా పట్టణంలోకి తీసుకువచ్చారు. పూరేగింపు దారవుపైపులు పొడుగున వున్నది. దారిలో వాలంటీర్ల స్వాగతద్వారాలు, సందిళ్ళు నిర్మించారు. ముఖ్యమంత్రికి, పి.సి.సి. అధ్యక్షుడికి ప్రతిపందిరి వద్ద స్త్రీలు తిలకం దిద్ది, హారతి ఇచ్చారు. పురుషులు పూలదండలు వేశారు. దారి పొడుగునా బాలబాలికలు హర్షధ్వానాలు చేస్తూ స్వాగతం చెప్పారు. ఒకచోట పూలదండల్లో మునిగి, బరువుతో సంగిపోయిన ముఖ్యమంత్రి "నా ప్రియమైన ప్రజల చేతుల్లో నేను బందీ అయినాను" అనటం విన్పించింది.

ముఖ్యమంత్రి అలసిపున్నా, మందహాసం చేస్తూ, ప్రజలకు ముకుళిత హస్తాలతో అభివాదం చేస్తూనే వున్నారు.

ముఖ్యమంత్రి బృందం పట్టణం చేరుకున్న అనంతరం శాసనసభ్యుడు శ్రీ అనంతవెంకటరెడ్డి నాయకత్వాన జిల్లా రైతుపోరాటం చెందిన రైతులు, స్థానిక చెరువు ఆయకట్టు క్రిందవున్న 1150 ఎకరాలకు తుంగభద్ర ఎగువకాలువ నీరు సరఫరా చేయాలని కోరారు.

అనంతపురం తాలూకా స్వర్ణకారులు, గుత్తి తాలూకా ఆయకట్టుదారులు, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. పట్టణ వ్యాపారుల సంఘం పురపాలక మంత్రికి ఒక వినతి పత్రం సమర్పించింది.

175 పంచాయతీలకు రక్షితనీటిసరఫరా పథకం

హైదరాబాద్, మార్చి 2: 175 పంచాయితీలకు రక్షిత మంచినీరు సమకూర్చే పథకం మరో దానిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. త్వరలో దీనిని అమలు జరుపుతారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం.వి. రాజగోపాల్ ఈ విషయాన్ని నిన్న ఇక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

ఇందుకుగాను జీవిత బీమా సంస్థ రు. 6 కోట్ల ఋణం మంజూరు చేసింది. ఇందులో 3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడు చేరాయించింది. మిగిలిన రు. 3 కోట్లు వచ్చే యేడు సమకూరుస్తుంది. 1975 లో ఈ పథకం అమలు పూర్తి కాగలదనుకుంటున్నారు.

ప్రభుత్వం సమకూర్చడానికి అంగీకరించిన ఆరుకోట్ల రూపాయలు నిజానికి పంచాయితీలు భరించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని వారి లెక్కల్లో సరి చేస్తారు.

ఈ పథకం అమలు జరిపేందుకు పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు క్రింద ప్రత్యేక విభాగాన్ని ఒకదానిని ప్రారంభిస్తారు.

ప్రకటన

మా వద్ద మేనేజరుగా పని చేయుచున్న శ్రీ కె.వి. సుబ్రహ్మణ్యంను ది 28-2-74 నుండి ఉద్యోగములోనుండి తొలగించడమైనది. కావున పై తేదీనుండి మారు, అతనికి ఎట్టి సంబంధము లేదు భకముందు అతని వలన జరుగు లావాదేవీలకు మారు ఎట్టి సంబంధము లేదు. ఇట్లు,

అనుపమ పిక్చర్సు, గాంధీనగర్, విజయవాడ-3



రు. 110/- లకే

4 బ్యాండ్ ఆల్ వేవ్ రేడియో తోషిబా

TOSHIBA ట్రాన్సిస్టర్

ఈ ట్రాన్సిస్టర్‌మీద హిందీ ప్రదేశంలోని యే స్టేషనైనా వినిపిస్తాయి. విదేశ వార్తలు, సిలోన్, బి.బి.సి., లండన్, మాస్కో వగైరాలు స్పష్టంగా వినవచ్చును. 2 యేండ్ల గ్యారంటీ. నకిలీ కి అర్థరు సంబంధం.

MA HU TRADERS (AIM—10)
5A/19, Ansari Road Delhi—6.

ఏ కెంట్లు కావలెను



శాలోఫెన్

బాధానివారిణి మాత్రలు

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీ

శాలోఫెన్ తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్లు నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ డాక్టర్లు సిఫారసుచేసే పటువైన ప్రక్రియ కలిగియుంది.

బాబూనాయుడు అప్పీలు దాఖలు

మద్రాసు, మార్చి 3 : సినీ నటి లీలారాణి ఇంట దరిమిలోరావును హత్యచేసిన ఆరోపణపై ఇటీవల తనకు విధించబడిన శిక్షపై శ్రీ బాబూనాయుడు చేసిన అప్పీలును నిన్న హైకోర్టులో జస్టిస్ బి.యస్. సోమసుందరం దాఖలు చేసుకున్నారు.

జస్టిస్ సోమసుందరం, శ్రీ బాబూనాయుడుకు బెయిలు కూడా మంజూరు చేశారు. రూ. 2 వేల ధరావతు, మరో ఇద్దరి జామీను ఇంతే మొత్తానికి పూచీ ఇప్పించే షరతుపై జామీను మంజూరు చేయబడింది.

—:o:—

విశాఖపట్నంలో లేబరేటరీ భవనాలు

విశాఖపట్నం, మార్చి 3 : నౌకాశాస్త్ర నిజ్ఞానం, సాంకేతిక పరిశోధనాశాలల భవనాల నిర్మాణానికి రక్షణమంత్రి సలహాదారు డా. బి. డి. నాగ్ చౌదరి శంకుస్థాపన గావించారు. లేబరేటరీ భవనాల మొదటిదశ నిర్మాణానికి సౌకర్యాలకు రు. 2.4 కోట్లు, రెండవదశ రు. 1.23 కోట్లు అవుతుంది.

లెఫ్టినెంట్ కర్నల్ ఎన్. హెచ్. సుందరేశన్ స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం 71 ఎకరాల స్థలం ఇచ్చిందన్నారు. దేశంలో ఇలాంటి లేబరేటరీ ఏర్పాటు కావడం యిదే నని తెలుస్తున్నది. (స్వ. వి.)

మదురా బట్టలతో తయారు చేయబడిన దుస్తులను ధరించేవారు నూటికి ఒక్కరే.

వారిని ఇట్టే కనుక్కోవచ్చు

అందరూ సమానులే. కాని మదురా సూట్ ధరించిన వ్యక్తి అందరికన్నా మిన్నగానే సాక్షాత్కరిస్తాడు.

అద్భుతమైన నాణ్యతగల 'టెరీన్' మిశ్రిత సూటింగులను 260 రకాల ఛాయలలో మదురా మిల్స్ సమర్పిస్తోంది. అంతేకాదు, ఎన్నో రకాల 'టెరీన్' మిశ్రిత షర్టింగులను కూడా. అన్నీ ఉత్తేజాన్ని కలిగించేవే. అన్నీ ఎంతో మన్నికైనవే. అన్నీ ప్రత్యేకతను ఎందించేవే.



మదురా బట్టలు

మదురా మిల్స్
మదురై, దక్షిణ ఇండియా.

5 TEL

డిస్ట్రిబ్యూటర్లు : మదురా కోట్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, విజయవాడ-1.
మదురా కోట్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, [illegible]-1.
రిటైల్ షో రూమ్ : వెట్టినాడ్ ఏజెన్సీస్, 40, పంతులు రోడ్, మద్రాసు-600002.

Keep your spirits up...



సోలాన్ నెం.1

గ్యారంటీగా శుద్ధమైన

మాల్ట్ విస్కీ

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్ స్థాపితం. 1855